

# మనం మెదక్

సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం । 14 । జూన్। 2026 పేజీలు: 8


# తెలంగాణ నీటి హక్కులను కాపాడాలి

- జహీరాబాద్ ప్రాంత ప్రతి ఆయకట్టుకు నిరంధించాలి

సాగునీటి విస్తరణకు తక్షణ చర్యలు చేపట్టాలి

ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వై నరోత్తం డిమాండు



తెలంగాణ నీటి హక్కులను కాపాడాలని జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఆయకట్టుకు సమృద్ధిగా నిరంధించాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వై నరోత్తం డిమాండు చేశారు. అంతే కాకుండా జహీరాబాద్ నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో సాగునీటి విస్తరణకు తక్షణ చర్యలు చేపట్టాలని, అందుకు కావలసిన నిధులు కూడా మంజూరు చేయాలని ఆయన కోరారు. శనివారంనాడు తన క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే ప్రధాన నినాదాలపై సాగిందని ఆయన గుర్తు చేశారు.. అందులో ముఖ్యమైనది నీటి హక్కుల పరిరక్షణ. కృష్ణా, గోదావరి నదులు తెలంగాణ గుండా ప్రవహిస్తున్న ప్పటికీ గతంలో ఈ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా అన్యాయంగా నిర్లక్ష్యం చేయబడిందని ఆయన చెప్పారు.

2

## ఆర్‌డిఓ ఎమ్ఆర్ఓ / ఐఓసీ కార్యాలయాలు

# పట్టణంలోకి తక్షణమే మార్చాలి

- కార్యాలయాలకు ప్రజలు పనుల మీద వెళ్ళాలి అంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు.
- మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి విజ్ఞప్తి
- సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు

2



## వికలాంగులకు సామాజిక భద్రత సాధన కోసం

# దేశవ్యాప్త ఉద్యమం

విబి జి రామ్ జి 2025 రద్దు చేయాలి. నరేగా ను కొనసాగించాలి.

జూలై 1న దేశ వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసనలు.

ఎన్ పి ఆర్ డి జాతీయ ఉపాధ్యక్షులు యం అడివయ్య.

3

ఉపాధి హామీ పథకం స్థానంలో విబి జి రామ్ జి 2025 అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయనికి వ్యతిరేకంగా జూలై 1న దేశ వ్యాప్తంగా నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జాతీయ ఉపాధ్యక్షులు యం అడివయ్య తెలిపారు.జూన్ 12 నాడు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై పట్టణంలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో నిర్ణయం చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుండి అమలు చేస్తున్న అమలు చేస్తున్న విబి జి రామ్ జి వలన గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగుల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగులలో నిరుద్యోగం, పేదరికం నిర్మూలన కోసం నరేగా చట్టం 2006 నుండి ఉపయోగపడిందని అన్నారు.





## మధ్యాహ్న భోజన నిర్వహణలో

# నాణ్యతకు ప్రాధాన్యం

ఎంఈవో పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి

2

నంగునూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సమావేశంలో ఎంఈవో పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి నంగునూరు, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో నిర్వహించి విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నంగునూరు మండల విద్యాధికారి (ఎంఈవో) పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి సూచించారు.

# తెలంగాణ నీటి హక్కులను కాపాడాలి

## - జహీరాబాద్ ప్రాంత ప్రతి ఆయకట్టుకు నిరందించాలి

**సాగునీటి విస్తరణకు తక్షణ చర్యలు చేపట్టాలి**
**ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్**
**వై నరోత్తం డిమాండు**





జహీరాబాద్ జూన్ 13 మనం న్యూస్: తెలంగాణ నీటి హక్కులను కాపాడాలని జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఆయకట్టుకు సమృద్ధిగా నిరంధించాలని రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ వై నరోత్తం డిమాండు చేశారు. అంతే కాకుండా జహీరాబాద్ నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో సాగునీటి విస్తరణకు తక్షణ చర్యలు చేపట్టాలని, అందుకు కావలసిన నిధులు కూడా మంజూరు చేయాలని ఆయన కోరారు. శనివారంనాడు తన క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే ప్రధాన నినాదాలపై సాగిందని ఆయన గుర్తు చేశారు.. అందులో ముఖ్యమైనది నీటి హక్కుల పరిరక్షణ. కృష్ణా, గోదావరి నదులు తెలంగాణ గుండా ప్రవహిస్తున్న ప్పటికీ గతంలో ఈ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా అన్యాయంగా నిర్లక్ష్యం చేయ బడిందని ఆయన చెప్పారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి, బనకచర్ల, కావేరి లింకు ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నదిలో తెలంగాణకు లభించాల్సిన 213 టీఎంసీలు, అలాగే కృష్ణా నదిలో 90 టీఎంసీల నీటి వినియోగ అవకాశాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన తేల్చి చెప్పారు. తెలంగాణ ప్రయోజ నాలను కాపాడాల్సిన రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశంపై నిర్లక్ష్య వైఖరి అవలంబించడం శోచనీయమన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో విస్తరించి ఉందన,.ఇక్కడ 76 సాగునీటి చెరువులు ఉన్నాయని, వాటి ఆయకట్టు 12,265 ఎకరాల వరకు ఉంటుంది వివరించారు. అయితే ప్రస్తుతం కేవలం 2,935 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతున్నదని ఆయన గుర్తు చేశారు. మిగతా ఆయకట్టు నిరుపయోగంగా మారిందని,ఈ చెరువుల నిర్వహణ కోసం జహీరాబాద్లో ఒక ఇరిగేషన్ డివిజన్ ఏర్పాటు చేయబడిందని, ఇందులో 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, 4గురు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,12 ఏఈ/ఏఈఈలు, సుమారు 30 మంది సాంకేతిక సిబ్బంది, 15 మంది పరిపాలనా సిబ్బంది పనిచేస్తు న్నారని తెలిపారు. వీరి నిర్వహణకు సంవత్సరానికి సుమారు 4 కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చవుతోందని ఆయన చెప్పారు. అయితే కాలువల దుస్థితి, చెరువుల బండల బలహీనత, నీటి పంపిణీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ఆయకట్టు విస్తరణ పనులు జరగడం లేదని ఆయన అన్నారు. ప్రజాధనం ఖర్చవుతున్నా రైతులకు తగిన ప్రయోజనం అందడం లేదని ఆయన వాపోయారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే చెరువుల మరమ్మతులు చేపట్టాలని, కాలువలను పునరుద్ధరించాలని, కొత్త సాగునీటి పనులకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించి పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో శివకుమార్, ఎస్.గోపాల్, ఎస్,వెంకట్,వీర్ శెట్టి, మేఘనాథ్, తదితరులు ఉన్నారు.

---

### ఆర్డిఓ ఎమ్ఆర్ఓ / ఐఓసీ కార్యాలయాలు

# పట్టణంలోకి తక్షణమే మార్చాలి

**- కార్యాలయాలకు ప్రజలు పనుల మీద వెళ్ళాలి అంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు.**
**- మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి విజ్ఞప్తి**
**- సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు**



హుస్నాబాద్ రిపోర్టర్ జూన్ 13 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ప్రభుత్వ కార్యాలయాలు హుస్నాబాద్ పట్టణానికి దాదాపు మూడు కిలోమీటర్లు దూరం ఉండడం వలన ప్రజలు తమ అవసరాల పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాలి అంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఎమ్ ఆర్ ఓ మరియు ఆర్ డి ఓ కార్యాలయాలు పట్టణంలో తక్షణమే మార్చాలి అని సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి విజ్ఞప్తి చేశారు.

శనివారం వారు మాట్లాడుతూ ఎక్కువ మంది పేద ప్రజలు వెళ్ళుతుంటారు. అక్కడి వెళ్ళాలి అంటే కనీసం ఆటో సౌకర్యం కూడ లేదు బస్ లో వెళ్లిన కనీసం ఒక కీలో మీటర్ వరకు నడిచి వెళ్ళాలి కష్టాలు పడి అక్కడికి వెళ్లిన కార్యాలయాలలో అధికారులు ఆఫీస్ లో అందుబాటు లో లేకుంటే గంటలు వేచి చూడక తిరిగి వస్తున్నారు. అక్కడ వేచి చూద్దాం అనుకుంటే అక్కడ మంచి నీళ్లు మరియు టీ కూడ దొరకని కష్టం ఉంది. అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో కొంత మంది స్వార్థ పరుల నిర్ణయంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్దిచేయడం కోసమే అక్కడ ఐ ఓ సి బిల్డింగ్ కట్టాలి అనే నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టంగా కనబడుతుంది. తప్ప వేరే ఏమి లేదు హుస్నాబాద్ పట్టణంలోని పాత ఎమ్ ఆర్ ఓ కార్యాలయం లో కార్యాలయాలకు సరి పడే అంత ఉంది కానీ అక్కడ భవనం నిర్మాణం చేయలేక పోయినారు. అప్పుడు పట్టణంలో మధ్యలో ఆర్ డి ఓ మరియు ఎమ్ ఆర్ ఓ కార్యాలయ భవనము ఉండేది ఎమ్ ఆర్ ఓ కార్యాలయం మాత్రం కొన్ని ఏండ్ల నూడే ఉండేది కానీ అప్పటి కార్యాలయ చరిత్రే తీసి వేసినారు. ఇప్పుడు పాత భవనం దేనికి అక్కరకు రానట్ల కనబడుతుంది. అక్కడ నూతన భవనం నిర్మాణం చేయుట కోసం శంకుస్థాపనలు చేసినారు. కానీ అక్కడ పనులు ఇప్పుడో నిలిచి పోయినావి అందుకోసం అప్పటి కొంత మంది పాలకులు నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ప్రస్తుతం ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రదాత ఎమ్మెల్యే, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రజలు ఇబ్బందులు తీర్చడానికి ప్రత్యేక చోరువ తీసుకోని ఐ ఓ సి కార్యాలయంను పట్టణంలోకి తీసుక వచ్చి కార్యాలయం నకు వెళ్లే ప్రజల ఇబ్బందులు పడకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి రాజు విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్ రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యతకు ప్రాధాన్యం

**ఎంఈవో పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి**



నంగునూరు జూన్13 మనం న్యూస్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి శనివారం రోజున నిర్వహించిన మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంఈవో పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి నంగునూరు, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో నిర్వహించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నంగునూరు మండల విద్యాధికారి (ఎంఈవో) పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి సూచించారు. శుక్రవారం నంగునూరులో నిర్వహించిన వంట నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికి కీలకమని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. భోజనం తయారీలో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తూ, నాణ్యమైన సరుకులను మాత్రమే వినియోగించాలని సూచించారు.

పాఠశాలల్లో విద్యార్థుల హాజరుకు అనుగుణంగా ఆహార పదార్థాల వినియోగం, నిల్వల నిర్వహణలో పారదర్శకత ఉండాలని తెలిపారు. వంటశాలలు, భోజనశాలలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆహారం వడ్డించే సమయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. భోజనం నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

మధ్యాహ్న భోజనానికి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఎంఈవో ఆదేశించారు. సమావేశంలో మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాలమాకుల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పోతి గంటి ప్రభాకర్ రావు సత్యనారాయణ టీ కనకయ్య మనీష్ కుమార్ సిఆర్పిలు పెంటయ్య మోహన్ బాబు రేణుక మరియు మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు పాల్గొన్నారు.



# వికలాంగులకు సామాజిక భద్రత సాధన కోసం దేశవ్యాప్త ఉద్యమం

**విబి జి రామ్ జి 2025 రద్దు చేయాలి.నరేగా ను కొనసాగించాలి. జూలై 1న దేశ వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసనలు. ఎన్ పి ఆర్ డి జాతీయ ఉపాధ్యక్షులు యం అడివయ్య.**

సంగారెడ్డి జూన్ 13 మనం న్యూస్ ప్రతినిధి : ఉపాధి హామీ పథకం స్థానంలో విబి జి రామ్ జి 2025 అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయనికి వ్యతిరేకంగా జూలై 1న దేశ వ్యాప్తంగా నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జాతీయ ఉపాధ్యక్షులు యం అడివయ్య తెలిపారు.జూన్ 12 నాడు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై పట్టణంలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో నిర్ణయం చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుండి అమలు చేస్తున్న అమలు చేస్తున్న విబి జి రామ్ జి వలన గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగుల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగులలో నిరుద్యోగం, పేదరికం నిర్మూలన కోసం నరేగా చట్టం 2006 నుండి ఉపయోగపడిందని అన్నారు.కేంద్రం తీసుకువచ్చిన విబి జి రామ్ జి గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. నరేగా సంఘర్షణ మోర్చాతో కలిసి వి బి జి రామ్ జి రద్దు కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేస్తామని హేచ్చరించారు.దేశంలో వికలాంగులపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాడి తీవ్రం అవుతుందని, మైనారిటీలపై దాడులు కొనసాగుతున్నాయని, ప్రజల జీవనోపాదిని దెబ్బతీయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నలు చేస్తుందని అన్నారు. మతపరమైన హింస దేశంలో అంగవైకల్యం పెరగడానికి దోహదపడుతుందని అన్నారు.ట్రాన్స్ జెండర్స్ చట్టానికి కేంద్రం చేసిన సవరణలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.ఉన్నత విద్యలో సమానత్వ, వివక్షత కొనసాగించే విదంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు.వికలాంగుల హక్కుల చట్టంలోని నిబంధనలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు.ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పంద పత్రం అమలులోకి వచ్చి 2026 నాటికి 20 ఏండ్లు అవుతుందని అన్నారు.కానీ చట్టంలో పేర్కొన్న అంశాలకు లోబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేయాల్సి ఉన్న అమలు కావడం లేదని అన్నారు.నియోజకవర్గల పునర్విభజన, ఎస్ఐఆర్ ప్రభావం వికలాంగులపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.ఇది



ప్రజాస్వామ్య విలువలకు ప్రధమమని అన్నారు.ఓటర్స్ జాబితా నుండి వికలాంగుల ఓట్లను తొలగించే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు.

బీజేపీ అమలు చేస్తున్న విధానాలు కార్పొరేట్ విధానాలు ప్రజల ఉపాధిని దెబ్బతీస్తున్నాయని, వేతనాలు తగ్గిపోయి నిరుద్యోగులుగా మారుతున్నారని అన్నారు.కేంద్రం అమలు చేస్తున్న లేబర్ కోడ్స్ వికలాంగులైన కార్మికులపై, వారి హక్కులపై ప్రభావం చూపుతాయని, లేబర్ కోడ్స్ రద్దు కోసం కార్మికులు చేస్తున్న పోరాటాలకు సంఘీభావంగా నిలబడుతామణి అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ చేయడం ద్వారా వికలాంగులు పొందే రిజర్వేషన్ కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్స్ అమలు కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అర్భాతంగా ప్రారంభించిన సుగమ్య భరత్ అభియాన్ పథకం కేంద్ర ప్రభుత్వ ప్రచారం కోసం తప్ప వికలాంగులకు ఉపయోగపడడం లేదని అన్నారు. సామూహిక ప్రాంతాలు వికలాంగులు వినియోగించుకునే విదంగా మార్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు.రైల్వేలో వికలాంగులకు సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. వికలాంగులకు అంత్యోదయ అన్నాయోజన కారడ్స్ ఇవ్వాలని సుప్రీం కోర్ట్ చెప్పున కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. వికలాంగుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమం చేయాలని సమావేశంలో నిర్ణయాలు చేశామని తెలిపారు.

---

# రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి

**ఓటు చోరీతో పాటు సీటు చోరికి వెనకాడని భాజపా డిసిసి జిల్లా అధ్యక్షులు తూంకుంట ఆంక్షారెడ్డి**



గజ్వేల్ జూన్ 13 మనం న్యూస్: కేంద్రంలోని బిజెపి సర్కార్ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే కాకుండా సీటు చోరీకి కూడా దిగజారినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూాకుంట అంక్షారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూాకుంట నర్సారెడ్డి విమర్శించారు. శనివారం గజ్వేల్ లో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో ఇంతకాలం ఓటు చోరీకి పాల్పడిన భాజపా ఇప్పుడు అధికారం కోసం సీటు చోరీకి కూడా వెనకాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేసే క్రమంలో అగ్రనేతలపై అక్రమ కేసులు నమోదు చేయిస్తుండగా, చివరకు గాంధేయవాది మీనాక్షి నటరాజన్ కు రాజ్యసభ సభ్యత్వాౌ దక్కకుండా కుట్రలు చేసినట్లు ఎద్దేవా చేశారు. ఎలాంటి కేసులు లేనప్పటికీ బిజెపి నేతల ఫిర్యాదుతో నామినేషన్ పత్రాలను తిరస్కరించడం సిగ్గుచేటని నిలదీశారు. ఇతర పార్టీల ఉనికి లేకుండా చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి భవిష్యత్తులో అదే గతి తప్పదని హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కుల మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి అసలు నైజాన్ని గమనించాలని సూచించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధికి అడ్డు తగులుతున్న బిజెపి నేతలను ప్రజలు నిలదీయాలని కోరారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం, సాగుకు సరిపడా ఎరువులు సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతుండగా, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషితో రైతులను ఆదుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, జిల్లా మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు సమీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మాజీ డిసిసి ఉపాధ్యక్షులు గుంటూకు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, కనకయ్య, నేతలు రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, డాక్టర్ వహీద్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజర్ తదితరులు పాల్గొన్నారు.




---

# మక్తమాసన్ పల్లి లో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేసిన సర్పంచ్ మహమ్మద్ ఫహీం



సిద్దిపేట రిపోర్టర్, జూన్13 మనం న్యూస్: ఉపాధి హామీ పనుల పురోగతి, పనుల నిర్వహణ విధానం, వేతనాల చెల్లింపులు, పని పరిస్థితులు తదితర అంశాలపై కూలీలతో మాట్లాడారు. ఈ రోజు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు అందులో భాగంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి మక్తమాసన్ పల్లి లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ కట్ చేసి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అక్కడి ఉపాధి హామీ కూలీలందరూ ప్రతాప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ ఫహీం, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

---

# వర్గల్ క్షేత్రంలో... వైభవంగా శని త్రయోదశి మహోత్సవం

**విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం... భక్తులతో కిటకిటలాడిన శంభుగిరి కొండలు**



వర్గల్ జూన్ 13 మనం న్యూస్: వర్గల్ క్షేత్రంలో శని త్రయోదశి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శనివారం తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రీ శనీశ్వర భగవానుడికి ప్రత్యేక పూజలు, తిల తైలాభిషేకాలు, అర్చనలు నిర్వహించి మహోత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారికి తిల, తైలాభిషేకం నిర్వహించగా, కుంభ మీన, మేష, ధనుస్సు సింహ రాశుల వారు తైలాభిషేకంతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. అలాగే శ్రీ విద్యాధరి, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్య, శ్రీ చంద్రమౌళీశ్వర, శ్రీ శంభులింగేశ్వర క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడగా, అమ్మవారి నామస్మరణతో శంభుగిరులు మార్మోగాయి.



# మేళ్ల కుంట చెరువు కబ్జాకు గురైందా ?

**కబ్జాకు గురైతే చర్యలేవి ?**
**మేళ్లకుంట చెరువుని ఆనుకొని ఉన్న ఒక పరిశ్రమ కబ్జా చేసిందని మున్సిపల్ పాలకవర్గం ఆరోపణ.**
**మున్సిపల్ పాలకవర్గం ఆరోపణను గడ చెవిని పెట్టిన అధికారులు.**
**నిజ నిర్ధారణకు ముందుకు రాని ఆరోపణలు ఎదుర్కొంటున్న పరిశ్రమ.**

గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 13 : గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో దోమడుగు ప్రాంతానికి చెందిన ఒక పరిశ్రమ మేలకుంట చెరువును కబ్జా చేసి ప్రహరీ గోడను నిర్మించిందని గుమ్మడిదల మున్సిపల్ పాలకవర్గం మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ నేతృత్వంలో అధికారులకు వినతి పత్రాన్ని సమర్పిస్తూ బహిరంగంగా విమర్శించారు. గతంలో ఇదే విషయమై ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖలు సంయుక్తంగా సర్వే చేయకపోవడంలో ఆంతర్యమేమిటో ఎవరికి అర్థం కావడం లేదని పలువురు అంటున్నారు. జిల్లాస్థాయి అధికారులతో సర్వే జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎప్పుడో నిర్మించిన పరిశ్రమ ప్రహరీ గోడ పై ఇప్పుడెందుకు ఆరోపిస్తున్నారని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కబ్జాపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# క్లీనప్ డ్రైవ్ చేసిన స్వాన్ స్వచ్ఛంద సంస్థ




గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 13 : ప్రకృతిని అడవులను కాపాడుకోవడమే లక్ష్యంగా గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ అటవీ ప్రాంతంలో స్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారీగా క్లీనప్ డ్రైవర్ కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం నాడు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. అడవిలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని అటవీ ప్రాంతాన్ని వారు శుభ్రం చేశారు. అనంతరం ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ' నుక్కడ్ నాటక్ ' వీధి నాటకం ప్రదర్శించారు. రాబోయే తరాలకు పచ్చని భవిష్యత్తు అందించడమే తమ లక్ష్యమని స్వాన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# వికలాంగులకు సామాజిక భద్రత సాధన కోసం దేశవ్యాప్త ఉద్యమం

**విబి జి రామ్ జి 2025 రద్దు చేయాలి.నరేగా ను కొనసాగించాలి.**
**జూలై 1న దేశ వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసనలు.**
**ఎన్ పి ఆర్ డి జాతీయ ఉపాధ్యక్షులు యం అడివయ్య**



సంగారెడ్డి జూన్ 13 మనం న్యూస్ ప్రతినిధి : ఉపాధి హామీ పథకం స్థానంలో విబి జి రామ్ జి 2025 అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయనికి వ్యతిరేకంగా జూలై 1న దేశ వ్యాప్తంగా నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జాతీయ ఉపాధ్యక్షులు యం అడివయ్య తెలిపారు.జూన్ 12 నాడు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై పట్టణంలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో నిర్ణయం చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుండి అమలు చేస్తున్న అమలు చేస్తున్న విబి జి రామ్ జి వలన గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగుల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగులలో నిరుద్యోగం, పేదరికం నిర్మూలన కోసం నరేగా చట్టం 2006 నుండి ఉపయోగపడిందని అన్నారు.కేంద్రం తీసుకువచ్చిన విబి జి రామ్ జి గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. నరేగా సంఘర్షణ మోర్చాతో కలిసి వి బి జి రామ్ జి రద్దు కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.దేశంలో వికలాంగులపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాడి తీవ్రం అవుతుందని, మైనారిటీలపై దాడులు కొనసాగుతున్నాయని, ప్రజల జీవనోపాదిని దెబ్బతీయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. మతపరమైన హింస దేశంలో అంగవైకల్యం పెరగడానికి దోహదపడుతుందని అన్నారు.ట్రాన్స్ జెండర్స్ చట్టానికి కేంద్రం చేసిన సవరణలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.ఉన్నత విద్యలో సమానత్వ, వివక్షత కొనసాగించే విదంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు.వికలాంగుల హక్కుల చట్టంలోని నిబంధనలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు.ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పంద పత్రం అమలులోకి వచ్చి 2026 నాటికి 20 ఏండ్లు అవుతుందని అన్నారు.కానీ చట్టంలో పేర్కొన్న అంశాలకు లోబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేయాల్సి ఉన్న అమలు కావడం లేదని అన్నారు.నియోజకవర్గల పునర్విభజన, ఎస్ఐఆర్ ప్రభావం వికలాంగులపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.ఇది ప్రజాస్వామ్య విలువలకు ప్రధమమని అన్నారు.ఓటర్స్ జాబితా నుండి వికలాంగుల ఓట్లను తొలగించే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు.

బీజేపీ అమలు చేస్తున్న విధానాలు కార్పొరేట్ విధానాలు ప్రజల ఉపాధిని దెబ్బతీస్తున్నాయని, వేతనాలు తగ్గిపోయి నిరుద్యోగులుగా మారుతున్నారని అన్నారు.కేంద్రం అమలు చేస్తున్న లేబర్ కొడ్స్ వికలాంగులైన కార్మికులపై, వారి హక్కులపై ప్రభావం చూపుతాయని, లేబర్ కొడ్స్ రద్దు కోసం కార్మికులు చేస్తున్న పోరాటాలకు సంఘీభావంగా నిలబడుతామణి అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ చేయడం ద్వారా వికలాంగులు పొందే రిజర్వేషన్ కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్స్ అమలు కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అర్భాతంగా ప్రారంభించిన సుగమ్య భరత్ అభియాన్ పథకం కేంద్ర ప్రభుత్వ ప్రచారం కోసం తప్ప వికలాంగులకు ఉపయోగపడడం లేదని అన్నారు. సాముహిక ప్రాంతాలు వికలాంగులు వినియోగించుకునే విదంగా మార్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు.రైల్వేలో వికలాంగులకు సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. వికలాంగులకు అంత్యోదయ అన్నాయోజన కారడ్స్ ఇవ్వాలని సుప్రీం కోర్ట్ చెప్పున కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. వికలాంగుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమం చేయాలని సమావేశంలో నిర్ణయాలు చేశామని తెలిపారు.



# దత్తగిరిలో వైభవంగా శని త్రయోదశి పూజలు- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జహీరాబాద్ ఆర్డీవో

**కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించిన ఆర్డీవో**

ఝరాసంగం. జూన్. 13.మనం. న్యూస్: సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో ఉన్న శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో వెలసిన శ్రీ శనీశ్వర స్వామి దేవాలయంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఆర్డీవో దేవుజా కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి శ్రీ శనీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలోని జ్యోతిర్లింగాలు, పంచవృక్షాలు, శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆర్డీవోకు ఆశ్రమ పీఠాధిపతి శ్రీ అవధూతగిరి మహారాజ్ పూలమాలలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. శని త్రయోదశి సందర్భంగా ఆశ్రమంలో భక్తుల రద్దీ నెలకొంది.

# మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఉచిత ఆరోగ్య శిబిరం

**ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ వీరమ్మ**

మనం న్యూస్ రేగోడ్ జూన్ 13:- హైదరాబాద్ మల్లారెడ్డి హాస్పిటల్ వారి నేతృత్వంలో రేగోడ్ మండలం జిగిర్యాల గ్రామంలో శనివారం నాడు అంగన్వాడి కేంద్రం వద్ద ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన జగిర్యాల సర్పంచ్ ర్యాకల వీరమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఉచిత క్యాంపు నిర్వహించిన మల్లారెడ్డి హాస్పిటల్ యాజమాన్యనికి అభినందించారు. మెరుగైన వైద్య సేవలను అందిస్తూ మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. డాక్టర్లు హరీష్ కుమార్ గుప్తా, జనరల్ మెడిసిన్ ప్రీతి సప్న ఆర్థోపెటిక్ ఎమర్జెన్సీ మెడిసిన్ వారు పలు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత క్యాంప్ నిర్వహించిన మల్లారెడ్డి హాస్పిటల్ యజమాన్యాన్ని పలువురు అభినందించారు.బిఎంటి, షుగర్, బిపి,వంటి పరీక్షలను ఉచితంగా చేశారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ మాజీ సర్పంచ్ నర్సింలు యువ నాయకులు బసవరాజ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అక్కన్నపేటలో ఘనంగా 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమం





అక్కన్నపేట మండలం జూన్ 13 మనం న్యూస్: భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమం నిర్వహించారు. అక్కన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలు, తరగతి గదులు, వరండాలను నాయకులు, కార్యకర్తలు, విద్యాశాఖ సిబ్బంది స్వయంగా శుభ్రం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్ది విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించే దిశగా చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా బిజెపి అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. పీఎం శ్రీ పథకం ద్వారా ఎంపికైన పాఠశాలలకు ప్రత్యేక నిధులు అందజేయడం, 10వ తరగతి విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ, విద్యార్థులకు మోదీ కిట్లు అందజేయడం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు.

ప్రభుత్వ పాఠశాలల పురోగతికి సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, నాయకులు జనగామ వేణుగోపాలరావు, కర్ణకంటి నరేష్, బోనగిరి మమత, తిరుపతి, కొయ్యడ సృజన్ కుమార్, కొడముంజ బాలరాజు, వెల్పుగొండ కొమరమ్మ రవీందర్, జన్నె రవి, బుచ్చమ్మ ,అర్జున్ నాయక్, చెరుకు సంపత్, మడక రవికుమార్, సునావత్ మోహన్ నాయక్, గుగులోతు తిరుపతి నాయక్, జంగపల్లి శ్రీనివాస్, లక్పత్ నాయక్, తీగల శ్రీనివాస్ గౌడ్, వేముల ప్రసాద్, ఇరుగు దిండ్ల రాజ్కుమార్, సందబోయిన కుమారస్వామి, సంతోష్, సిరికొండ జగదీశ్వర్ చారి, మోటె ఐలయ్య, బత్తిని జీవన్, తీగుల చంద్రం, కోమటి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, గిరిమల రాజు, గంధం సాయిలు, కొలిపాక గట్టయ్య, శిరం రాజయ్య, లింగాల ఎల్లయ్య, లింగాల యాదయ్య, జిల్లా కనుకయ్య, రాహుల్, సంజీవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి, ఆవుల కుమార్, గంగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం – ప్రజాస్వామ్యానికి ఆయుధమా? లేక కొందరి చేతుల్లో వ్యాపార సాధనమా?

సిద్దిపేట రిపోర్టర్, జూన్13 మనం న్యూస్: ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం 2005లో తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టం (రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ - ఆర్ టి ఐ) దేశ చరిత్రలో ఒక మైలురాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ఈ చట్టం సామాన్య పౌరుడికి రాజ్యాంగబద్ధమైన అస్త్రంగా మారింది.

ఒకప్పుడు ప్రభుత్వ కార్యాలయాల గడప తొక్కినా సమాచారం దొరకని పరిస్థితి ఉండేది. కానీ ఆర్టీఐ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత అటెండర్ నుండి కలెక్టర్ వరకు, గ్రామ పంచాయతీ నుండి సచివాలయం వరకు ప్రజా సమాచారాన్ని అడిగే హక్కు ప్రతి పౌరుడికి లభించింది. ఫలితంగా వేలాది అవినీతి వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ప్రజాధనం దుర్వినియోగం, నకిలీ బిల్లులు, అక్రమ నియామకాలు, భూ కబ్జాలు, సంక్షేమ పథకాలలో జరిగిన అవకతవకలు ప్రజలకు తెలిసే అవకాశం ఏర్పడింది.

అయితే, కాలక్రమేణా ఈ చట్టం అసలు లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా కొన్ని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ఈ చట్టం కొందరి చేతుల్లో వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ కక్షసాధింపులు, ఒత్తిళ్ల సాధనంగా మారుతోందనే ఆరోపణలు పెరుగుతున్నాయి.

కొన్ని సంఘాలు, కొందరు ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే వ్యక్తులు, విద్యార్థి సంఘాల నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తులు ఆర్టీఐ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న లోపాలు, అక్రమాలపై సమాచారం సేకరించడం వరకు సరైనదే అయినప్పటికీ, ఆ సమాచారాన్ని పొందిన తర్వాత తప్పు చేసిన అధికారులతో రాజీ పడటం, పరస్పర ప్రయోజనాల కోసం కుమ్మక్కవడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పౌర సమాజ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సమాచారం సేకరించిన తర్వాత దానిని ప్రజల ముందుకు తీసుకురాకుండా, సంబంధిత అధికారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని మౌనంగా ఉండిపోవడం వల్ల అవినీతి నిర్మూలన లక్ష్యం దెబ్బతింటోంది. చట్టాన్ని ఉపయోగించి అవినీతిని బయటపెట్టాల్సిన వారు, అదే అవినీతిలో భాగస్వాములవుతున్న పరిస్థితులు సమాజంలో ప్రమాదకర సంకేతాలుగా కనిపిస్తున్నాయి.

రాజకీయ రంగంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. అధికార పార్టీ చేసిన అక్రమాలపై ప్రతిపక్షాలు, ప్రతిపక్షాలు చేసిన అవినీతిపై అధికార పార్టీలు ఆర్టీఐ సమాచారాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నప్పటికీ, చివరకు ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ప్రధానంగా మారుతున్నాయని విమర్శలు ఉన్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజల ముందు పోరాటం చేస్తున్నట్లు కనిపించినా, తెరవెనుక చీకటి ఒప్పందాలు



కుదుర్చుకుని వ్యవహారాలను మసకబార్చే ఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి.

ఇలాంటి పరిస్థితులను చూస్తే 'అందరూ శాకాహారులే... రొయ్యల ముళ్లు ఎవరు యాడబోయారు?' అనే సామెత గుర్తుకు వస్తుంది. అవినీతి వ్యతిరేక పోరాటం పేరిట ప్రారంభమైన అనేక అంశాలు చివరకు వ్యక్తిగత ప్రయోజనాల వద్దే ముగిసిపోతున్నాయనే భావన ప్రజల్లో పెరుగుతోంది.

అయితే దీనర్థం ఆర్టీఐ చట్టం విఫలమైందని కాదు. దేశంలో ఇప్పటికీ వేలాది మంది నిజాయితీ గల పౌరులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు ఈ చట్టాన్ని సమాజ ప్రయోజనాల కోసం సమర్థవంతంగా ఉపయోగిస్తున్నారు. వారి కృషి వల్లనే అనేక అవినీతి కేసులు వెలుగులోకి వచ్చి ప్రభుత్వాలకు, అధికారులకు జవాబుదారీతనం పెరిగింది.

అందుకే ప్రస్తుతం అవసరమైంది చట్టాన్ని బలహీనపరచడం కాదు; చట్టంలోని లొసుగులను సరిదిద్దడం. ఆర్టీఐ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా చర్యలు తీసుకునే విధానాన్ని మరింత పటిష్టం చేయాలి. సమాచారాన్ని పొందిన తర్వాత దుర్వినియోగం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశాలను పరిశీలించాలి. అలాగే సమాచారాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించే వారిని ప్రోత్సహించాలి.

సమాచార హక్కు చట్టం కేవలం ఒక చట్టం కాదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షణ కవచం. ప్రజల పన్నుల డబ్బుతో నడిచే ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకున్న పర్యవేక్షణ హక్కుకు ఇది ప్రతీక. ఈ ఆయుధం బలహీనపడితే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుంది. కాబట్టి నిజమైన సమాజ శ్రేయస్సు కోరే పౌర సమాజం, సామాజిక సంఘాలు, విద్యార్థి నాయకులు, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు అందరూ ఈ చట్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత ఉంది. వ్యక్తిగత లాభాల కోసం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం ఆర్టీఐని వినియోగించాలి. రాజ్యాంగం సామాన్యుడికి అందించిన ఈ శక్తివంతమైన ఆయుధాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత.

సమాచార హక్కు చట్టం బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది. ఆర్టీఐని కాపాడటం అంటే ప్రజల హక్కులను, ప్రజాధనాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే.

వ్యాసకర్త :
**దేవులపల్లి భూపతి,**
ఎం.ఏ, ఎం.ఫిల్, డి.ఎడ్,
( జర్నలిస్ట్),వాగ్గేయకారుడు .
9642228313

## మంజీరానదిపై అక్రమంగా చేపల చెరువులు ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

సింగూర్ ను కాలుష్యం నుండి కాపాడాలి .
సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు.



సంగారెడ్డి జూన్ 13 మనం న్యూస్ ప్రతినిధి : మంజీరానదిపై అక్రమంగా చేపల చెరువులు ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజీరా పరివాహక ప్రాంతంలో అడ్డగోలుగా చెరువులు తవ్విన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేపల చెరువులకు రెవిన్యూ, ఇరిగేషన్, మత్స శాఖ అనుమతి తీసుకోవాలని అన్నారు.ఏడాది కాలంగా చేపల చెరువులు ఏర్పాటు చేసి విషపూరిత కాలుష్య జలాలను నదిలోకే వదిలేస్తుంటే అధికారులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు.ఏడాదికాలంగా అక్రమ విద్యుత్ను వినియోగించడం, కుళ్లిన గుడ్లు, చికెన్ వ్యర్థాలతో చేపలను పెంచడం.. ఇదంతా బహిరంగంగానే జరుగుతునా అధికార యంత్రాంగం కిమ్మనడం ఉండటం అధికారుల నిర్లక్ష్యం కు నిదర్శనం అన్నారు.పైసా ఖర్చు లేకుండా, మంజీర నీళ్లు, భూమి, విద్యుత్ వంటివన్నీ ఉచి తంగా వాడేస్తుండడం.. చేపల చెరువుల నిర్వాహకులకు భారీగా లాభాలు తెచ్చిపెడుతోందని అన్నారు. సంగారెడ్డి, మెదక్, హైదరాబాద్, నిజాంబాద్ జిల్లాలకు త్రాగు నీళ్లు అందిస్తున్న మంజీరా కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## విద్యుత్ షాక్‌తో అసిస్టెంట్ లైన్‌మెన్ మృతి



సంగారెడ్డి జూన్ 13 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి మండలం ఇరిగిపల్లి గ్రామానికి చెందిన తలారి రంజిత్ కుమార్ (34), టీజీ ఎస్పీడీసీఎల్ లో అసిస్టెంట్ లైన్మెన్గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం ఉదయం సుమారు 09:20 గంటల సమయంలో గ్రామానికి చెందిన గౌండ్ల భర్తయ్య పొలంలోని ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్ పోయిందని సమాచారం అందడంతో దానిని అమర్చేందుకు వెళ్లాడు.

ఈ క్రమంలో ఫ్యూజ్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి 11 కేవీ విద్యుత్ లైన్కు కుడి చేయి తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్కు గురయ్యాడు. వెంటనే సహచరులు, స్థానికులు అతడిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

విధి నిర్వహణలో ఉండగానే జరిగిన ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ

# ముమ్మాటికి బీజేపీ కుట్రే

- నిన్న ఓటు..నేడు సీటు చోరికి దిగజారిన బీజేపీ
- పటాన్ చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్ చెరు, జూన్ 13(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ బాధాకరమని, ఇది ముమ్మాటికి బీజేపీ కుట్రేనని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల్లో ఎదుర్కోలేక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెన్నుపోటు రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. మొన్నటి వరకు ఓటు చోరికి పాల్పడిన బీజేపీ ఇప్పుడు సీటు చోరీ మొదలు పెట్టిందని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను కాలరాస్తూ.. ప్రతి పక్షాలను అణిచివేయడమే లక్ష్యంగా బీజేపీ పాలన కొనసాగుతోందని అన్నారు.

మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి కమలం పార్టీ కార్యకర్తగా వ్యవహరించారని చెప్పారు. ఆ పార్టీకి సంఖ్య బలం లేకున్న మధ్యప్రదేశ్ లో మూడో అభ్యర్థిని నిలబెట్టడంతో బీజేపీ కుట్ర బయటపడిందన్నారు. రాజకీయ కుట్రతోనే మహిళ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభలో అడుగు పెట్టకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీ, సీబీఐ ద్వారా ప్రతి పక్షాలను అణగదొక్కుతూ.. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం బీజేపీ జేబు సంస్థగా మారిందని, మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఇందుకు ఉదాహరణ అని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ సీటు కైవసం

నంగునూరు, జూన్ 13 మనం న్యూస్ :-సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్డ్-2026 ఫలితాల్లో సిద్దిపేట జిల్లా గట్లమల్యాల గ్రామ విద్యార్థిని మోర వర్ష అద్భుత ప్రతిభ కనబరిచారు.శనివారం విడుదలైన జోసా మొదటి విడత సీట్ల కేటాయింపులో దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఇఖీఉ) సీటును సాధించింది. ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్డ్స్ ఆల్ ఇండియా స్థాయిలో 1544వ ర్యాంక్ సాధించగా, ఓబీసీ కేటగిరీలో 263వ ర్యాంకుతో ఈ అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు.

జేఈఈ అడ్వానస్డ్ మాత్రమే కాకుండా ఇటీవల విడుదలైన వివిధ పోటీ పరీక్షల్లోనూ వరుస ర్యాంకులతో తన విజయకేతనాన్ని ఎగురవేసింది. జేఈఈ మెయిన్స్-2026 పరీక్షలో ఏకంగా 99.92 పర్సంటైల్ సాధించింది. ఆల్ ఇండియా స్థాయిలో 1362వ ర్యాంక్, ఓబీసీ కేటగిరీలో 235వ ర్యాంక్ సొంతం చేసుకుంది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన టీజీ ఎప్సెట్-2026 పరీక్షలోనూ రాష్ట్ర స్థాయిలో 148వ ర్యాంక్ సాధించి తన అసాధారణ ప్రతిభను చాటుకుంది. విద్యార్థిని స్వగ్రామం నంగునూరు మండలం గట్ల మల్యాల కాగా, ప్రస్తుతం వీరి కుటుంబం సిద్దిపేటలో నివసిస్తోంది. విద్యార్థి తల్లిదండ్రులు బింగి కవిత, మోర గణేశ్ ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడం విశేషం. తండ్రి మోర గణేశ్ కొహెడ మండలం గుండారెడ్డి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి బింగి కవిత నంగునూరు మండలం బీసీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్నారు. వర్ష పెద్ద నాన్న మోర మోహన్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. చిన్నప్పటి నుంచి ఇంట్లో ఉన్న విద్యా వాతావరణం, తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం, విద్యార్థి పట్టుదల, కఠిన శ్రమే ఈ అద్భుత విజయానికి కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థ అయిన ఐఐటీ బాంబేలో, అదీ ఎంతో డిమాండ్ ఉన్న కంప్యూటర్ సైన్స్ గ్రూపులో సీటు సాధించడంతో విద్యార్థి స్వగ్రామమైన గట్ల మల్యాల గ్రామంతో పాటు



సిద్దిపేటలో వ్యక్తమవుతున్నాయి. జిల్లా గర్వించదగ్గ విజయాన్ని సాధించిన ఈ విద్యార్థిని, అతని తల్లిదండ్రులను గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు బంధుమిత్రులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి..

# బడి పిల్లలకు సురక్షితంగా చేర్చండి

బడి బస్సుల డ్రైవర్లకు డిఎస్పీ బానోత్ సైదా నాయక్ సూచన

జహీరాబాద్ జూన్ 13 మనం న్యూస్: ట్రాఫిక్ నిబంధనలు పాటించి బడి పిల్లలకు ఇంటి నుంచి బడికి, బడి నుంచి ఇంటికి ఉదయం, సాయంత్రం వేళల్లో సురక్షితంగా చేర్చాలని జహీరాబాద్ డిఎస్పీ బానోత్ సైదా నాయక్ సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తే ఏ సమస్య ఉండబోదని ఆయన చెప్పారు. శనివారంనాడు పట్టణ పరిధిలోని ప్రవేయిట్ పాఠశాలల బస్సు డ్రైవర్లతో రోడ్డు భద్రత నిబంధనలు, వాహనాల ఫిట్నెస్, బస్సుల తాలూకు అన్ని ధృవీకరణ పత్రాల అబ్డేట్ వంటి తదీతర అంశాలపై వారికి అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ




సమావేశంలో జహీరాబాద్ పట్టణ సిఐ ఎస్ శివలింగం, పట్టణ ఎస్ఐ లవకుమార్, ఎస్ఐ2 పిఎన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ డిఎస్పీ బానోత్ సైదా నాయక్ మాట్లాడుతూ బడి బస్సుల డ్రైవర్లు బడి పిల్లలకు తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ప్రాణాల ఫిట్నెస్ కూడా సరిగా చూసుకోవాలని సూచించారు ప్రధానంగా బస్సుల బీమా విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని వాహనాల అభిమానులు అప్డేట్ చేసుకోవాలని కోరారు.

# స్వచ్ఛ పాఠశాల - స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**భూక్య సంపత్ నాయక్**

**బిజెపి హుస్నాబాద్ (రూరల్) మండలం అధ్యక్షుడు**

హుస్నాబాద్ రిపోర్టర్ :జూన్13 మనం న్యూస్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు 12 సంవత్సరాలు పూర్తయి దిగ్విజయంగా కొనసాగుతున్న సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు హుస్నాబాద్ మండల రూరల్ అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో పొట్లపల్లి, మహమ్మదాపూర్, మీర్జాపూర్, బల్లు నాయక్ తండ, పందిళ్ళ, వంగరామయ్యపల్లి గ్రామాల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.





హుస్నాబాద్ మండలలోని అన్ని గ్రామాల పాఠశాలల ప్రాంగణం, స్కూల్ గ్రౌండ్స్, తరగతి గదులు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేస్తూ ప్రత్యేక శుభ్రత కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, స్వచ్ఛమైన పాఠశాల - ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది అని నాయకులు పేర్కొన్నారు.

దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం తీసుకువచ్చిందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పాఠశాల, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.గ్రామ ప్రజలు స్వచ్ఛతపై అవగాహన పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లావుడియా ధన్ సింగ్, పుట్ట కొమురయ్య, అనిల్, రాజు, చరణ్, కనకయ్య , లావుడియా రాజన్ నాయక్, ఇస్లావత్ తిరుపతి, బొల్లి సుధాకర్ ,బొల్లి శ్రీనివాస్, రవీందర్ ,రత్నాకర్ రెడ్డి ,

పిట్టల సంతోష్ ,కన్నె శంకర్, చంద్రశేఖర్ రెడ్డి, పిన్నెల్లి శ్రీనివాస్, అయోధ్య రామిరెడ్డి,మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్లో పైన చర్యలు తీసుకోండి: బీఎస్పీ

సిద్దిపేట రిపోర్టర్, జూన్13 మనం న్యూస్: బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి హాజరై మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా లో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు ఎల్కేజీ యూకేజీ కి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్న కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్లో పైన వెంటనే చర్యలు తీసుకోవాలి పాఠశాలలు మొదలుకాకముందే బుక్స్ యూనిఫామ్ పాఠశాలల లోనే అధిక ధరలకు అమ్ముతు విద్య హక్కు చట్టాన్ని తుంగలోకి తొక్కుతున్న అన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని పాఠశాలలను సీజ్ చేయాలని ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే దీనిపైన బహుజన్ సమాజ్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రోమాల బాబు, సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్జ్ పంగబాబు,లతానియల్,యాదగిరి పాల్గొన్నారు.

## బుల్లెట్ రైలు కోసం సంఘటితంగా ఉద్యమిద్దాం

**ముక్తకంఠంతో అఖిల పక్ష నాయకుల ప్రకటన**



జహీరాబాద్ జూన్ 13 మనం న్యూస్: జహీరాబాద్ మీదుగా హైదరాబాద్ బుల్లెట్ రైలు కోసం సంఘటితంగా ఉద్యమిద్దామని స్థానిక అఖిల పక్ష పార్టీల నాయకులు ముక్తకంఠంతో ప్రకటించారు. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావాలని, అన్ని పార్టీల వారు సంఘటితంగా ఉద్యమిద్దామని వారు వెల్లడించారు. బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ డిపిఆర్ జహీరాబాద్ నుండి వికారాబాద్ కు మార్చడంపై కూడా ఆయా పార్టీల అఖిల పక్ష నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై శనివారంనాడు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం , సీపీఐ, సిపిఎం, ఎంజేపీ, టిఆర్ పి, అఖిలపక్ష నాయకులు, ఉద్యోగ సంఘాలు, మేధావులు,వ్యాపార సంఘాలు,కుల సంఘాలు,విద్యార్థి సంఘాలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, వివిధ పార్టీ నాయకులు, ముఖ్యులు మాట్లాడుతూ బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ డిపిఆర్ ను జహీరాబాద్ నుండి వికారాబాద్ కు మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తిరిగి జహీరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ ను వెంటనే మంజూరు చేసేంత వరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తు కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని వారు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం నుంచి రైల్వేస్టేషను వరకు అఖిల పక్షాల నాయకులు పాదయాత్రగా వెళ్లి (సెంట్రల్ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు సంతకాలు సేకరించిన లేఖలను) జహీరాబాద్ రైల్వే స్టేషను మేనేజరుకు అందజేశారు.







## వలిమా వేడుకలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి డాక్టరు ఏసిఆర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

జహీరాబాద్ జూన్ 13 మనం న్యూస్: కోహిర్ పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాలులో శనివారం నాడు జరిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మొహమ్మద్ వహీద్ అలీ కుమారులు మొహమ్మద్ వాజీద్, మొహమ్మద్ జావీద్ ల వలీమా వేడుక విందు కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి, నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ డాక్టరు ఏ.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై వధూ,వరులను సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆశీర్వదించి, హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మున్సిపల్ ఛైర్మన్ అశోక్, వైస్ ఛైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ హన్నాన్ జావీద్, కోహిర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ శంషీర్ అలీ, కౌన్సిలరు మొహమ్మద్ అహ్మద్, కోహిర్ ఎంపీపీ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ షౌకత్ అలీ, ఎంపీపీ మాజీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ షాకిర్ అలీ, డైరెక్టరు సత్తార్, కోహిర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ ముజఫర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని వధూ,వరులకు ఆశీర్వదించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్ధులకు సర్టిఫికెట్లు ప్రధానం

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**



సంగారెడ్డి జూన్ 13 మనం న్యూస్ ప్రతినిధి : స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ , సంగారెడ్డిలో శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ టీజీఐసీ ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మగ్గం శిక్షణ పూర్తి చేసిన శిక్షణార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ పుష్పగుచ్ఛంతో నిర్మల జగ్గారెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం శిక్షణార్థులందరూ కరతాళధ్వనులతో ఆమెకు హృదయపూర్వక స్వాగతం తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా బ్యూటీ పార్లర్ శిక్షణ పొందుతున్న 34 మంది శిక్షణార్థినులు రూపొందించిన బ్రైడల్ మేకప్ ప్రదర్శనను నిర్మల జగ్గారెడ్డి తిలకించి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారి గెటప్, భారతమాత గెటప్తో పాటు వివిధ సాంప్రదాయ అలంకరణలతో శిక్షణార్థినులు చేసిన ప్రదర్శనలు ఆమెను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ సంస్థ కార్యకలాపాలు, శిక్షణా కార్యక్రమాల గురించి వివరించారు. ఎస్ బి ఐ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలో గ్రామీణ యువతకు పూర్తిగా ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నామని, శిక్షణతో పాటు భోజన, వసతి (హాస్టల్) సౌకర్యం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. సంస్థలో శిక్షణ పొందిన వారిలో అధిక శాతం మంది స్వయం ఉపాధి లేదా ఉపాధి అవకాశాలు పొందుతూ జీవితంలో స్థిరపడుతున్నారని వివరించారు.

ఈ విషయాలను తెలుసుకున్న నిర్మల జగ్గారెడ్డి సంస్థ సేవలను ప్రశంసిస్తూ, గ్రామీణ యువత అభివృద్ధికి కృషి చేస్తున్న డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ ని అభినందించారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఆడపిల్ల అభల కాదు... ఆది పరాశక్తి అని కొనియాడుతూ, ప్రతి మహిళ స్వయం శక్తితో ఎదిగి ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడ అన్యాయం జరిగినా ధైర్యంగా ప్రశ్నించాలని, తమ హక్కుల కోసం నిలబడాలని సూచించారు.

శిక్షణార్థులు ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలను మధ్యలో వదిలేయకుండా నిరంతరం సాధన చేస్తూ స్వయం ఉపాధి ద్వారా గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గారి సేవలను స్మరించుకుంటూ, ఆమె నాయకత్వం మహిళలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహిళలు తమ ప్రతిభను నమ్ముకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శిక్షణార్థులను ఉత్సాహపరిచారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్ నాయక్, సంస్థ కో-ఆర్డినేటర్లు శివశంకర్, నర్సింలు, జేఆర్పీ లక్ష్మీప్రియ, దుర్గ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా ప్రతాపరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

**ఆలయాల్లో పూజలు**
**రక్తదాన శిబిరాలు**
**అన్నదాన కార్యక్రమాలు**



గజ్వేల్ జూన్ 13 మనం న్యూస్: టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలను గజ్వేల్ పట్టణంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. శనివారం ఉదయం నుండే కార్యకర్తలు కోలాహలంగా ఒకచోటకు చేరి ప్రతాపరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాన వీధిలో తిరగడంకనిపించింది. అలాగే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్దకు చేరుకున్న కార్యకర్తలు ప్రతాపరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతాప్ రెడ్డి అక్కడికి రావడంతో కోల హలం మొదలయ్యింది ప్రతాపరెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు కార్యకర్తలు నాయకులు పెద్దపెట్టున రావడం జరిగింది. ఉదయం నుండి కార్యకర్తలు నాయకులు పట్టణంలోని వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అదే కాకుండా మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు మీరే కాకుండా ప్రజ్ఞాపూర్ లో కౌన్సిలర్ రూప వెంకటేష్ ఆధ్వర్యంలో కూడా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో స్థానిక ఇంద్ర పార్క్ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది. ప్రతాపరెడ్డిని కలిసి ఎందుకు భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావడంతో గజ్వేల్ పట్టణం కులాహలంగా మారిపోయింది. ఈ కార్యక్రమంలో మా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మాజీ ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకున్న ప్రతాపరెడ్డి**

టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ చైర్మన్ ప్రతాపరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఫామ్ హౌస్ లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర రావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని సూచించినట్లు తెలిసింది.







---

## తెలంగాణ పద్మశాలి కో-ఆపరేటివ్ కార్పొరేషన్ నూతన చైర్మన్ గూడూరి శ్రీనివాస్‌ను కలిసిన ఏటి.భాను ప్రసాద్



సిద్దిపేట రిపోర్టర్, జూన్13 మనం న్యూస్: తెలంగాణ పద్మశాలి కో-ఆపరేటివ్ కార్పొరేషన్ నూతన చైర్మన్ గూడూరి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. తెలంగాణ మాదిగ దండోరా జిల్లా కమిటి ఆధ్యర్యంలో తెలంగాణ పద్మశాలి కో-ఆపరేటివ్ కార్పొరేషన్ నూతన చైర్మన్ గూడూరి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు.

చైర్మన్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి ఎస్సీ ల వర్గీకరణ చేసి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ ద్వారా యువత,నిరుద్యోగు లు ఇట్టి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు, ఉన్నతమైన స్థాయిలో ఉండాలని వారు కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమం లో తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏటి. భానుప్రసాద్, జిల్లా అధ్యక్షులు మల్లిగారి సారయ్య, పట్టణ అధ్యక్షులు పొన్నాల యాదగిరి, సత్యం, సుక్క తిరుపతి,ప్రహిత కుమార, మహేందర్, సత్యం,ఎనుగందుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్ బి హెచ్ కాలనీలో నగర సంకీర్తన



జహీరాబాద్ జూన్ 13 మనం న్యూస్: జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలోఎస్ బి హెచ్ కాలనీలోని హనుమాన్ మందిరం ప్రాంగణం లో ఈ నెల 14న ఉదయం 6 గంటలకు 211 వ నగర సంకీర్తన నిర్వహించ నున్నట్లు ఆ సంస్థ బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల వారి ప్రార్థన, కృష్ణ భక్తి పూర్వక కీర్తనలు, సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు, అక్షయ పాత్ర నిర్వహణ బాధ్యులు విభీషణ్ దాస ప్రభుజీ ద్వారా భగవద్గీత కర్మ యోగం లోని శ్లోకాలపై చర్చ, నర్సింహా ఆరతి అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని వివరించారు. అదేవిధంగా వచ్చే నెల 18 న జహీరాబాద్ లో, వచ్చే నెల 26న హుగ్గెల్లి లో నిర్వహించతలపెట్టిన జగన్నాథ్ రథ యాత్రకు సంబంధించి సమావేశం జరుగుతుందని వెల్లడించారు. వైష్ణవ భక్తులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి సంకీర్తన మహా యజ్ఞంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.